01ATP04FFF.qxd:01ATP04FFF.qxd 01/01/01 7:12 AM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 05 సెప్టెంబర్ 2022 పేజీలు : 04

- అనంతపురం నగరంలో ముగిసిన గణేష్ ఉత్సవాలు
- నిమజ్జనానికి తరలిన వినాయకులు
- నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం
- ఐదు రోజుల పూజల అనంతరం నిమజ్జనానికి తరలిన గణనాథులు

నిమజ్జనానికి తరలుతున్న వినాయకులు

పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు

నవోదయ కాలనీలో కీలు గుర్రాలతో గణనాథులకు విడ్కోలు పలుకుతున్న కమిటీ నేతలు

శోభాయాత్ర పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎస్పీ, అధికారులు, నేతలు

అనంతపురం సిటి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని ఐదు రోజులపాటు కొలువు దీరిన గణనాథులు ఆదివారం నిమజ్జనానికి తరలి వెళ్లాయి. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని నగరంలో పెద్ద ఎత్తున ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణనాథులను ప్రతిష్టించి ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆదివారం సాంప్రదాయ బద్దంగా గణేష్ నిమజ్జనాన్ని ఆయా కమిటీల సభ్యులు నిర్వహించారు. నగరంలోని ప్రసిద్ధిగాంచిన వినాయక చౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శోభయాత్ర కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మహ్మద్ వసీం, జిల్లా ఎస్పీ పక్కీరప్పతోపాటు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన గణనాథులకు ఆదివారం సాయంత్రం ప్రముఖులు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికిఉత్సవ విగ్రహాలను తరలించారు. అదే విధంగా నగరంలోనిపలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను ఆయా కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి కోలాహలం, డిజె కార్యక్రమం యువతల కేరింతల మధ్య నిమజ్జనానికి తరలించారు. నగరంలోని హౌసింగ్ బోర్డులో కీలు గుర్రాలుతో నిమజ్జనానికి ఏర్పాటు చేసిన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. నిమజ్జన కార్యక్రమానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నగర పాలక సంస్థతోపాటు పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేపట్టింది. నగరమంతా ఒకే చోట కాకుండా పలు ప్రాంతాల్లో నిమజ్జనం చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. జై బోలో గణేష్ మహరాజ్ నినాదాలతో నగరం హోరెత్తింది. ఐదు రోజులపాటు నిర్వహించిన గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయని చెప్పవచ్చు.

మూగ జీవాల మూగ వేదన

- అన్నీ అరకొర సౌకర్యాలే...
- అధికారుల వైద్యసేవలు అంతంతే....

మౌళిక వసతులులేని పెడబల్లిలోని పశువైద్యశాల

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), సెప్టెంబర్ 04, ప్రభాతవార్త

మనిషికి బాధవస్తే చెప్పుకునేందుకు భాష ఉంది... అదే బాధ పశులుకు వస్తే ఎవరికి చెప్పుకోగలవు... అలాంటి మూగజీవాల మూగ వేదనను తెలుసుకొని వాటి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టేది పాడిరైతులు, పశువుల కాపరులు మాత్రమే. అయితే ఆ పశువుల కాపరులకు వాటి పరిస్థితి అర్థమౌతుందే కానీ, వాటికి అందించాల్సిన వైద్యంమాత్రం తెలియదు. అలాంటి మూగ జీవాలను ఆసుపత్రికి అని తీసుకెళితే అక్కడ పరీక్షించి రోగం నయం చేసే వైద్యుడు లేకపోవడంతో ఏమి చేయాలో పాలు పోని స్థితిలో పశువుల కాపరులు కొట్టుమిట్టాడుతుంటే మరో వైపు మూగజీవాలు రోగాల పాలై మృత్యువుకు దగ్గర వుతున్నాయి. ముఖ్యంగా పశువైద్యమంటే ఇంత నిర్లక్ష్యమా....! నోరు తెరచి తమ బాధను చెప్పుకోలేని జీవాలకు సరైన వైద్యసదుపాయాలు కల్పిం చడంలో సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్య వైఖరి వహిస్తుండడం... ఒక ప్రక్క అన్ని అరకొర సౌకర్యాలే దర్శనమిస్తుండగా, మరో ప్రక్క సిబ్బంది కొరత.... ఉన్న అరకొర భవనాలు సైతం శిథిలావస్థకు చేరుకోవడంతో పశు వైద్యసేవలు మృగ్యంగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాడి పరిశ్రమ అభివృద్ధి కొరకు బల్క్ మిల్క్ డైరీలు, సంచార పశువైద్యశాలలు, ఆర్‌బికెల యందు విహెచ్ఎస్‌లు, గోపాల మిత్రలు తదితర శాఖల నిర్వాహణతో పశువులకు ఉత్తమ సేవలు అందించాలన్న లక్ష్యం అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా నిర్వీర్యం అవుతున్నది. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి, సమీప మండలాలైన కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలయందు 9 పశువైద్యశాలలు ఉండగా, వాటిలో పుట్టపర్తికి ఓడిసి ఎడి శ్రీరామ్ నాయక్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తుండగా, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలకు ఎడిగా మల్లేష్ గౌడ్ విధులు నిర్వహిస్తున్నారు. అయితే కొత్తచెరువు మండలం మొత్తానికి మండల కేంద్రంలో ఉన్న ఒకే ఒక పశువైద్యశాల నందు ఎడినే డాక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే ఆయన కూడా విధులకు సక్రమంగా హాజరు కావడం లేదన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమౌతున్నాయి. బుక్కపట్నం మండలంలో క్రిష్ణాపురం, పాముదుర్తి, గూనిపల్లి, బుక్కపట్నం గ్రామాలలో నాలుగు పశువైద్యశాలలు ఉండగా వాటన్నింటిని డాక్టర్ ఉదయ్‌కుమార్ అనే వైద్యులు పర్యవేక్షిస్తూ కొత్తచెరువుకు సైతం ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తుండడంతో పని ఒత్తిడి ఎక్కువ అయి ఆయన కూడా తన వృత్తికి సరైన న్యాయం చేయలేని పరిస్థితి నెలకొంది. పుట్టపర్తి మండలంలోని నిడుమామిడి, పెడపల్లి, వెంగళమ్మచెరువు, పుట్టపర్తిలలో నాలుగు పశువైద్యశాలలు ఉండగా, ఒక్క డాక్టర్ కూడా లేక శ్రీరామ్ నాయక్ ఓడిసి ఇన్‌చార్జ్ ఎడినే పుట్టపర్తిలో కూడా ఎడిగా వ్యవహరిస్తూ జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఎల్ఎస్ఎ ఈశ్వర్‌నాయక్ విధులు నిర్వహిస్తూ మిగిలిన చోట గోపాల మిత్రలే వైద్యులుగా వ్యవహరిస్తూ అరకొర వైద్యం అందిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రతి చోట పశు వైద్య సిబ్బంది కొరత ఉండడంతో ప్రజలు పశువులకు ఏదైనా రోగం వస్తే ఎటువెళ్ళాలో పాలు పోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేథ్యంతో వందలాది పశువులు సరైన వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి. ఇటీవల బుక్కపట్నం మండలం పాముదుర్తి గ్రామం నందు పాడి రైతు రమేష్ తన దూడకు జబ్బు చేయడంతో స్థానిక పశువైద్యశాలకు తీసుకురాగా, అక్కడ పని చేస్తున్న అటెండర్ రసూల్‌బీ, గోపాల మిత్రలు కలసి తమకు తెలిసిన అరకొర వైద్యం అందించడంతో ఆ దూడ మృతి చెందింది. దీంతో మస్థాపానికి గురైన పాడి రైతు ఆసుపత్రి ఆవరణంలో గుంత తీయించి తన పాడిదూడను పూడ్చి నిరసన తెలపడం శోచనీయం. ప్రస్తుతం నూతనంగా నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రాలలో పశువైద్యానికి అవసరమైన సౌకర్యాలు సిబ్బందికి గదులు, ఔషధాలు కేటాయిస్తామని చెప్పినా ప్రభుత్వ ఆ ఊసే ఎత్తకపోగా అక్కడ ఎలాంటి సదుపాయాలు, సౌకర్యాలు కల్పించకపోవడం గమనార్హం.

ఇదిలా ఉండగా, జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల శిథిలావస్థలో భవనాలు ఉండడం, భవనాలు ఉన్నచోట సిబ్బంది కొరత ఉండడంతో పశువులకు సరైన వైద్య సదుపాయాలు లేక పాడి రైతలు అవస్థలు వర్ణణాతీతంగా మారాయి. శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 32 మండలాలకు గాను 72 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండగా, అందులో వి.పి.సికి 1, షీప్‌ఫాంకి 1, జెడి కార్యాలయానికి 1, మిగిలిన 39 మంది వైద్యులే ఉండగా మరో 30 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 18 ఎడి పోస్టులు ఉండగా, 16 మంది విధులు నిర్వహిస్తుండగా, ఇద్దరు ఎడిలు యుపిసి హిందూ పురంలో ఉండడం, పూర్తి స్థాయి ఎడిలు ఉన్నారు. డిడిలు 06 మంది ఉండగా, ధర్మవరం ఒకరు, పెనుకొండ ఇద్దరు, హిందూపురంలో ఇద్దరు, పుట్టపర్తికి ఒకరు పూర్తి స్థాయిలో డిడిలు పని చేస్తున్నారు. ఆర్‌బికె కేంద్రాలు 114 ఉండగా, అనిమల్ హస్బండరీ అసిస్టెంట్‌లు 114 మంది పని చేస్తున్నారు. గోపాల మిత్రలు 91 మంది స్వయం ఉపాధి పొందుతూ జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్నారు. వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్లు 08 మంది పని చేస్తున్నారు. జూనియర్ వెటర్నరీ అధికారులు 14 మంది పని చేస్తున్నారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్లు 23 మంది పని చేస్తున్నారు. వెటర్నరీ అసిస్టెంట్‌లు 61 మందికిగాను, 06 మంది మాత్రమే ఉన్నారు. 55 ఖాళీలు ఉన్నాయి. ఖాళీ ఉన్న ఈ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాగా, జిల్లా వ్యాప్తంగా ఉన్న 114 ఆర్‌బికెలలో 114 మంది అనిమల్ హస్బండరీ అసిసెంట్లు ఉన్నప్పటికీ వారి పట్ల పర్యవేక్షణ కొరవడడం, సరైన సదుపాయాలు, సౌకర్యాలు లేకపోవడంతో పాటు ఔషధాలు లేకపోవడంతో చేసేది లేక పశువులకు వైద్య సేవలు అందించలేని దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి శిథిలావస్థలో ఉన్న భవనాలకు మరమ్మత్తులు చేయించి మౌళిక వసతులను కల్పించి, పశువులకు మెరుగైనా వైద్యసేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కోటలో "క్యాడర్"కు పార్థుని బర్త్‌డే "బూస్ట్"

- జనసముద్రం మధ్య..క్రేన్లతో పైకెత్తి ఆపిల్ గజమాలతో ముంచెత్తి
- పార్థునికి పట్టాభిషేకమే బహుమతిగా..కోటలో వేలాది తెలుగుసైన్యం
- రేసులో ముందున్నాననే సంకేతం అదే బర్త్‌డే సందేశం
- ఆ ఇద్దరూ మినహా ..ఊరూ వాడా కదిలింది..కోట జనంతో నిండింది
- ఫంకాకు పవర్ చూపించిన పార్థుడు..శ్రేణుల్లో జోష్

క్రేన్ సాయంతో భారీ ఆపిల్ గజమాల వేస్తున్న దృశ్యం

గోరంట్ల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక ఆకేషన్ ద్వారా పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని, మనోధైర్యం నింపాలన్న లక్ష్యమే తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి బర్త్‌డే వేడుకలు ఈ సంఘటనలకు నిరద్శనంగా నిలిచాయని తెలుస్తోంది. నియోజకవర్గం వ్యాప్తంగా 5 మండలాల నుండి గ్రామగ్రామాల నుండి

మిగతా 2లో...



భారత్ జోడో యాత్ర-భారత ఐక్యతకు ప్రతీక

-పిసిసి ప్రచార కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి

సమావేశంలో ప్రసంగిస్తున్న పిసిసి ప్రచార కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్తఈ

కాంగ్రెస్ పార్టీ జాతీయనేత రాహుల్‌గాంధీ ఈనెల 7వ తేది నుండి చేపడుతున్న భారత్ జోడో యాత్ర దేశ రాజకీయాల్లో కీలక మలుపు తీసుకురాబోతోందని, మార్పు కోరుకుంటున్న ప్రజలను ప్రభావితం చేస్తుందని పిసిసి ప్రచార కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అదివారం స్థానిక అర్ అండ్ బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అయన మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ మతతత్వంతో విచ్ఛిన్నకర పాలన సాగిస్తోందని, ప్రభుత్వ అస్తులు, కంపనీలు విశాఖ ఉక్కు, బిఎస్ఎన్ఎల్,రైల్వేలు, ఇలా ఒకటేమిటి అన్నింటినీ విక్రయించేందుకు బిజెపి సిద్ధమవుతూ, ప్రైవేటీకరణ పేరుతో తమ కొమ్ముకాసే అదాని,బదానీలకు కట్టబెట్టే యత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రాహుల్‌గాంధీ ఈనెల 7వ తేది నుండి భారత్ జోడో యాత్రను చేపట్టి దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలతో పాటు మరోరెండు కేంద్రపాలిత రాష్ట్రాల గుండా 3,575 కిలోమీటర్ల పొడవునా పాదయాత్ర చేపట్టారని, ఈ యాత్రను విజయవంతం చేయడంలో దేశప్రజలందరూ భాగస్థామ్యులు కావాలని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రకు సంఘీభావంగా కళ్యాణదుర్గం పట్టణంలో కూడా సెప్టెంబర్ 7వ తేదిన వాల్మీకి సర్కిల్ నుండి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం వరకూ సంఘీభావ యాత్ర సాగిస్తున్నామని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయా లని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోయ నాగరాజు, డిసిసి ఉపాధ్యక్షులు తిమ్మప్ప, ఏ బ్లాక్ అధ్యక్షులు జియావుద్దీన్, సీనియర్లు ఫకృద్దీన్, గోవిందు, లక్ష్మన్న,మల్లయ్య, డిసిసి కార్యదర్శి కొలిమిదాదాపీర్, ఉద్దీవ్‌సింగ్ దాదాఖలందర్, మార్కెట్ రఘు, గణేష్ పాల్గొన్నారు.

అసమ్మతివర్గ నేతలకు అధిష్టానం నుండి మళ్లీ పిలుపు

-సెప్టెంబర్ 6వ తేదిన క్రైసిస్ కమిటీ ముందు హాజరుకావాలని అదేశం

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న అసమ్మతి వర్గ విభేదాలు నివారించేందుకు ఈనెల 3వ తేదిన జరగాల్సిన అసమ్మతి వర్గాల సమావేశం వాయిదా పడటంతో పార్టీ క్యాడర్‌లో నిరాశ చోటు చేసుకుంది. అయితే కమిటీలో కీలకనేత ఎనుముల రామకృష్ణుడుకు అస్వస్థత కారణంగా వాయిదా వేసారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంతో పాటు ఎన్నికల ప్రచారాలను కూడా చేపట్టేందుకు సాగుతున్న వ్యూహరచనల్లో విభేదాలను నివారాలని పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీలో ఇన్‌చార్జి వర్సెస్ అసమ్మతి నేతలకు ఈనెల 6వ తేదిన విజయవాడకు రావాలని పిలుపువచ్చినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అసమ్మతి నేతలు ఎవరికివారు వాడిగా, వేడిగా తమ వాదనలు వినిపించేందుకు సిద్ధమౌతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇన్‌చార్జి వ్యతిరేకవర్గం సీనియర్లను కలుపుకుని పోవడం లేదని, ద్వితీయశ్రేణిలో కూడా ఇన్‌చార్జి పట్ల తీవ్ర అసంతృప్తి నెలకొంటున్న నేపథ్యంలో ఇన్‌చార్జి వెంట నడిచే నాయకులు,కార్యకర్తలు పలుచబడ్డారని అసమ్మతినేతలు పలు సందర్భాల్లోనే కాకుండా ఈనెల 3వ తేదిన కూడా కమిటీ సభ్యుల్లో కొందరిని కలుసుకుని విన్నవించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇన్‌చార్జిని వ్యతిరేకించడమే కాకుండా టిక్కెట్లు అశిస్తున్న వారిలో ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంతరాయచౌదరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కంబదూరు కరణం రామ్మోహన్‌చౌదరి, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జునలతో పాటు ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడును కూడా రావాలని అదేశించినట్లు తెలుస్తోంది.అధినేత చంద్రబాబునాయుడు కూడా కళ్యాణదుర్గం నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు పరిస్థితులను కూడా గమనిస్తున్నట్లు పార్టీలో చర్చసాగుతోంది. అరోపణలు, ఫిర్యాదులను క్రైసిస్ కమిటీ ఎలా నివారిస్తుందో అన్న అంశంలో నియోజకవర్గవ్యాప్తంగా ఉత్కంఠ రేకెత్తిస్తోంది. కళ్యాణదుర్గంలో తెలుగుదేశం పార్టికి పూర్వ వైభవం వచ్చేలా అందరినీ ఎలా సమన్వయం చేస్తారో-అధికారపార్టీని ఎదుర్కొనేందుకు ఎలాంటి వ్యూహాలను నిర్దేశిస్తారో ఈనెల 6వ తేదిన విజయవాడలో సీనియర్ నేత ఎనమల రామకృష్ణుడు నేతృత్వంలోని కమిటీ సమావేశంలో స్పష్టం అవుతుందని ఉత్కంఠతో పార్టీ వర్గాలు ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది.

ఆలయానికి శుద్ధ తాగునీటి ప్లాంట్ వితరణ

బొమ్మనహాళ్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

దాతలు ఇచ్చిన శుద్ధ నీటి ప్లాంట్

మండల పరిధిలోని నేమకల్లుగ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఆంజినేయస్వామి ఆలయంలో శుద్ధి తాగునీటి ప్లాంట్‌ను ఐదు మంది దాతలు ఇచ్చినట్లు గ్రామ సర్పంచు పరమేశ్వర తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆలయానికి వచ్చే భక్తుల కోసం శుద్ధి నీటి ట్యాంకును ఏర్పాటు ఎస్ఎల్‌వి స్టీల్స్, జెఆర్ మెటల్స్, సాయిబాలాజీ, రావుస్టీల్, రామాంజినేయులు ఇస్పాత్ ఈ ఐదు ఫ్యాక్టరీల యజమానులు వితరణగా ఇచ్చినట్లు తెలిపారు. సుమారు దాని విలువ 3 లక్షల వరకు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ధర్మకర్తలు వన్నూరుస్వామి, శాంతయ్య, గ్రామ పెద్దలు గాదిలింగ, వసిగిరి, జగన్, అన్నదాన కమిటీ చైర్మన్ రామాంజినేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలలో మొక్కలు నాటిన అడిషనల్ ఎస్పీ

డి.హిరేహాళ్ సెప్టెంబరు 4 ప్రభాతవార్త

పాఠశాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం

అనంత ప్రకృతి పౌండేషన్ హరి వారి బృందం ఆధ్వర్యంలో నాగలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆదివారం డి.హిరేహాళ్ మండలం నాగలాపురం గ్రామంలో జరిగిన మొక్కలునాటే కార్యక్రమంలో ముఖ్యలథితిగా అడిషినల్ ఎస్పీ ఎ.హనుమంతప్ప పాల్గొన్నారు. ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నటరాజ్, విద్యాకమిటీ చైర్మెన్ వన్నూరుస్వామి, రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉప కార్యదర్శి నారాయణస్వామి, గ్రామ పెద్ద గోపాల్‌రెడ్డి లతో కలసి పాఠశాల ఆవరణలో 350 పలు రకాల మొక్కలు నాటారు. పాఠశాలలో మొక్కలు నాటేందుకు కేంద్ర బిందువైన అనంత ప్రకృతి పౌండేషన్ బృందంతో కలసి అడిషినల్ ఎస్పీ మాట్లాడుతూ మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టి భావితరాలకు సంపదను సమకూరస్తున్న పౌండేషన్ బృందం వారి ఆలోచనలు ఎంతో ఘనమని కొనియాడారు. ఈ మొక్కలను గ్రామస్థులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సంరంక్షించి కాపాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తలారి రాజప్ప పాల్గొన్నారు.

పిడుగు పాటుకు రైతు మృతి

డి.హిరేహాళ్ సెప్టెంబరు 4 ప్రభాతవార్త

మృతి చెందిన బండేరు హనుమప్ప

డి.హిరేహాళ్ మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన రైతు బండేరు హనుమప్ప(40) పిడుగు పాటుకు గరై మృతి చెందారు. ఆదివారం ఆ రైతు పొలం పనులు ముగించుకుని కుటుంబ సభ్యులతో కలసి ఎండుల బండిలో ఇంటికి తిరుగు ప్రయాణ మయ్యారు. దారిలో వస్తుండగా ఉరుములు, మొరుపులుతో కూడిన వర్ష కురువడంతో ఎద్దుల బండి తోలుతున్న ఆయనపై మాత్రమే పిడుగుపడి ఈ ఘటన చోటు చేసుకుంది. అప్పటి వరకు కుటుంబ సభ్యులతో కలసి ఆడుతూ పాడుతూ పొలం పనులు చేసిన ఆయన తన వారి కళ్ళెదుటే ప్రాణాలు వదలడం బాదాకరమని గ్రామస్థులు, సాటి రైతులు, తన మిత్రులు వాపోయారు. ఆయన ఆకస్మిక మరణం తో గ్రామంలో తీవ్ర విషాద చాయలు అలుముకున్నాయి. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బందువులు ఆర్తనాధాలతో గ్రామంలో ఒక్క సారిగా నిశబ్ద వాతావరణం అలుముకుని గ్రామస్థులు ఉలికి పాటుకు గురయ్యారు.

పిఎం కిసాన్‌కు ఈ కేవైసి చేయించుకోండి

బత్తలపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలో పిఎం కిసాన్ కింద నగదు జమ అయ్యేందుకు ఈ కేవైసి చేయించుకోని రైతులు ఈనెల 7లోపు ఈ కేవైసి చేయించుకోవాలని ఏఓ ఓబిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పిఎం కిసాన్ కింద నగదు జమ చేసేందుకు రైతులు ఈ కేవైసి తప్పని సరిగా చేయించుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఈ కేవైసి చేయించుకోని వారు వెంటనే ఈ కేవైసి చేయించుకోవాలని రైతులకు ఆయన సూచించారు.

కొండను తవ్వి ఎలుకలు పట్టారు..!

ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

స్వాధీనం చేసుకున్న రాయితీ బియ్యం

ఉరవకొండ పోలీసులు కొండను తవ్వి ఎలుకలు పట్టారు. కచ్చితమైన సమాచారంతో పోలీసులు ఆదివారం ఉదయం మండల పరిధిలోని లత్తవరం గ్రామంలోని సుంకలమ్మ ఆలయంవద్ద రాయితీ బియ్యంతో కూడిన ఐచర్ (నంబర్: కేఏ 06 ఎబీ 1854) వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రజల నుండి సేకరించిన రాయితీ బియ్యాన్ని లోడ్‌చేసి ఇతర ప్రాంతాలకు తరలించడానికి సిద్ధం చేస్తుండగా దాడి చేసిన పోలీసులు ఐచర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి పట్టణానికి చెందిన పాత నేరస్తుడైన అధికార వైసీపీకు చెందిన రాయితీ బియ్యం వ్యాపారి మారేష్‌పై కేసు నమోదు చేశారు. ఇదంతా బాగానే ఉండగా సాధారణంగా ఐచర్ వాహనంలో 15 నుండి 18 టన్నుల వరకు తరలించే అవకాశం ఉండగా పోలీసులు స్వాధీనం చేసుకున్న ఐచర్‌లో మాత్రం కేవలం 40 బస్తాలు (20 క్వింటాళ్లు) రాయితీ బియ్యాన్ని గుర్తించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. పోలీసులు బియ్యాన్ని వాహనంలో లోడ్ చేస్తున్నపుడు పట్టుకున్నట్లు తెలుస్తుండగా అప్పటికే సిద్ధం చేసుకున్న మిగిలిన బియ్యం బస్తాలు ఎక్కడున్నాయనే ప్రశ్న తలెత్తుతోంది. ఉరవకొండ పోలీసులు అక్రమ బియ్యం రవాణాచేసే ఐచర్ వాహనాన్ని ఎప్పుడు పట్టుకున్నా అందులో కేవలం 40 నుండి 50 బస్తాలే ఉంటూ వస్తుండటం వారి ప్రత్యేకతగా చెప్పాలి. పోలీసుల కనుసన్నల్లోనే బియ్యం వ్యాపారం ఉరవకొండ ప్రాంతంలో జోరుగా కొనసాగుతోందని బలమైన ఆరోపణలు ఉండగా పత్రికల్లో బియ్యం వ్యాపారంపై వార్తలు వచ్చి ఉన్నతాధికారుల ఒత్తిడులు అధికమైనపుడు మాత్రమే ఇలా అడపదడపాగా దాడులు చేయడం సర్వసాధారణమైందని తెలుస్తోంది. ప్రతినిత్యం ఉరవకొండ, గ్రామీణ ప్రాంతాల నుండి టన్నుల కొద్ది బియ్యం ఎంచక్కా రాష్ట్ర సరిహద్దులు దాటి పోతుండటం విశేషం.

జెడ్పీకు త్వరలో రూ.30 కోట్ల వరకు నిధులు

-జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె.భాస్కర్‌రెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

కె.భాస్కర్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్‌కు 15 ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తుండగా త్వరలో 25 నుంచి 30 కోట్ల రూపాయలు వరకు వచ్చే అవకాశం ఉందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) కె.భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన ఉరవకొండకు వచ్చిన సందర్భంగా స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో తనను కలిసిన విలేఖరులతో మాట్లాడారు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 70 శాతం నిధులు జిల్లాలోని పీఏబీఆర్ కేంద్రంగా నడిచే వివిధ తాగునీటి పథకాల నిర్వహణకే ఖర్చు కానున్నాయన్నారు. తమవద్ద ఉన్న జనరల్ ఫండ్, 15వ ఆర్థిక సంఘం నిధుల్లో ఇప్పటికే ఒక్కొక్క జెడ్పీటీసీకు 15 నుంచి 20 లక్షల రూపాయలతోపాటు యంజీ ఎన్ఆర్ఈజీఎస్ నుండి మరో 30 లక్షల రూపాయలను సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి కేటాయించగా పనులు జరుగుతున్నాయన్నారు. శిథిలమైన భవనాల స్థానంలో నూతన మండల పరిషత్ కార్యాలయ భవనాల నిర్మాణానికి ఉరవకొండ, కూడేరు మండలాల నుండి 2 కోట్ల రూపాయల వంతున అంచనా వ్యయాలతో ప్రతిపాదనలు వచ్చాయని వాటిని ప్రభుత్వానికి పంపుతున్నామన్నారు. ఈ నాలుగేళ్ళు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు సంబంధించి ఉమ్మడి జిల్లా పరిషత్తే కొనసాగుతుందని జిల్లాలో 4 వరకు ఎంపీటీసీ స్థానాలు వివిధ కారణాలవల్ల ఖాళీ అయ్యాయని కె.భాస్కర్‌రెడ్డి వివరించారు.

కత్తిపోట్లకు గురై మటన్ వ్యాపారి మృతి..!

ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

కత్తిపోట్లకు గురైన ఎరికల సునీల్‌ను ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం.

మటన్ వ్యాపారుల మధ్య గొడవ జరుగగా కత్తిపోట్లకు గురైన ఎరికల సునీల్ (24) మృత్యువాత పడిన ఘటన ఉరవకొండ పట్టణంలోని మటన్-చికెన్ మార్కెట్‌లో ఆదివారం ఉదయం చోటు చేసుకొంది. ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...పట్టణంలోని మాస్టర్ సీవీవీ నగర్‌కు చెందిన ఎరికల సునీల్ తన తండ్రి నాగరాజుతో కలిసి స్థానిక మటన్-చికెన్ మార్కెట్‌లో గత 30 సంవత్సరాలుగా చికెన్ సెంటర్ నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో ఆదివారం కావడంతో సెంటర్‌లో మటన్ విక్రయిస్తుండగా మార్కెట్‌లోనే బండిమీద మటన్ విక్రయించే దూదేకుల వన్నూరుస్వామి తన సెంటర్ వద్దకు వచ్చి మటన్‌ను 600 రూపాయలకు కిలో చొప్పున ఎలా అమ్ముతావని గొడవకుదిగి అక్కడేవున్న కత్తిని తీసుకొని దాడిచేసి సునీల్ వీపుపై పొడిచాడు. దీంతో స్థానిక వ్యాపారులు వన్నూరుస్వామిని వారించి గాయపడిన సునీల్‌ను స్థానిక ప్రభుత్వాసుపత్రికి ద్విచక్రవాహనంలో తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అయితే రక్తస్రావం ఆగకపోగా పరిస్థితి విషమంగా మారడంతో కర్నూల్‌కు తరలి స్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మృతుడు సునీల్ తండ్రి నాగరాజు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు దాడికి పాల్పడిన వన్నూరుస్వామిను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కాగా ఈ ఘటన పట్టణంలో సంఛలనం రేకెత్తించింది.

ఆధార్‌లో ఓటరు కార్డు అనుసంధానాన్ని వేగవంతం చేయండి

-బీఎల్ఓలకు సూచించిన నియోజకవర్గ ఎలక్టోరోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కె.భాస్కర్‌రెడ్డి

-విధులకు డుమ్మా కొట్టిన నలుగురు బీఎల్ఓలకు షోకాజ్ నోటీసుల జారీ

బీఎల్ఓతో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎలక్టోరోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కె.భాస్కర్‌రెడ్డి.

ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జెడ్పీ సీఈఓ, ఉరవకొండ నియోజకవర్గ ఎలక్టోరోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కె.భాస్కర్‌రెడ్డి సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల ఆదివారం పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానం ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన కూడేరు, ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విధులకు డుమ్మా కొట్టిన కూడేరులో ఇద్దరు, ముద్దలాపురంలో ఒకరు, ఉదిరిపికొండలో ఒక బీఎల్ఓలకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ కె.భాస్కర్‌రెడ్డి ఉరవకొండలో విలేఖరులతో మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోగల 259 పోలింగ్ కేంద్రాల పరిధిలో 2,12,384 మంది ఓటర్లు ఉండగా అందులో ఇప్పటికే 87,766 మంది ఓటరు కార్డులు ఆధార్‌తో అనుసంధానం అయ్యాయన్నారు. ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ద్వారా 2,182 మంది ఓటరు కార్డులను అనుసంధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈఆర్ఓలు బ్రహ్మయ్య, అనీల్‌కుమార్ సిబ్బంది ఉన్నారు.

రామకృష్ణఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:

రామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణ హృదయం గుండె మరియు షుగర్ క్లీనిక్ ఆధ్వర్యంలో అమదగూరు మండలం జౌకలకొత్తపల్లి నందు ఆదివారం 48వ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రామకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితో కలసి ఈ ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ వైద్యశిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గుండెజబ్బులు, రక్తపోటు, షుగర్, థైరాయిడ్ మరియు సాధారణ వ్యాధులకు పరీక్షలు చేయించుకొని అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిబిరం నందు ఇసిజి, షుగర్ పరీక్షలను కూడా పూర్తి ఉచితంగా అందించారు.

అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం

-మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ విగ్రహాల ఊరేగింపు

-పెన్నహోబిళం, హంద్రీనీవా, హెచ్ఎల్‌సీ కాలువల్లో నిమజ్జనాలు

నిమజ్జనానికి తరులుతున్న వినాయక విగ్రహాలు

ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

వినాయక చవితి పర్వదినం సందర్భంగా పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కొలువుదీర్చిన వినాయక విగ్రహాలను ఆదివార ం 5వ రోజు నిమజ్జనం గావించారు. పదుల సంఖ్యలో విగ్రహాలను ఉదయం నుండి సాయం త్రం వరకు మేళతాళాలు, డప్పు వాయిద్యాలు మధ్య రంగులు చల్లుకుంటూ బాణాసంచా పేల్చుతూ 'జైబోలో గణేష్ మహరాజ్‌కి జై' అంటూ నినాదాలు చేస్తూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, లారీలు, బస్సులు, ఈచర్‌లు, ఆటోలుపై ప్రత్యేకంగా అలంకరించి వినాయక ప్రతిమలను పెట్టి ఊరేగింపులు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. పర్యావరణ పరిరక్షణకు మండల పరిధిలోని పెన్నహోబిళం పరిసరాల్లోని యేటిగంగమ్మవద్ద పెన్నానదీ పరివాహక ప్రాంతంతోపాటు లత్తవరం, చిన్నముష్టూరువద్ద హంద్రీనీవా కాలువ, మోపిడి తదితర ప్రాంతాల్లో హెచ్ఎల్‌సీ కాలువలు, పీఏబీఆర్‌లో విగ్రహాలను నిమజ్జనం చేశారు. కాగా విగ్రహాల ఊరేగింపుకు ముందు ఉత్సవ సమితులు భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. నిమజ ్జనోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐలు వి.హరినాథ్, బి.శేఖర్‌ల ఆధ్వర్యంలో ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

ఉరవకొండ ప్రాంతంలో భారీ వర్షం..!

ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.

నింబగల్లు ఎస్సీ కాలనీలో చేరిన వర్షపునీరు

ఇళ్ల మధ్యలోకి నీరు చేరిన దృశ్యం

పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు ఏకధాటిగా భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరింది. గత రెండు రోజులుగా విపరీతమైన ఎండలతో సతమతమైన ప్రజలు ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో కొంత ఉపశమనం పొందారు. మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలోకి వర్షపునీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గాలేని కారణంగా ఎప్పుడు చిన్నపాటి వర్షం కురిసినా కాలనీలో ఇదే పరిస్థితి నెలకొంటోందని అయినా ఎవరూ పట్టించుకుకోవడం లేదని వాపోతున్నారు.

వేల రూపాయలు ధర పలికిన లడ్డు ప్రసాదాలు

ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

వినాయక చవితి పండుల వేడుకల్లో భాగంగా పట్టణంలోని వివిధ చోట్ల ఏర్పాటు చేసిన వినాయకుల లడ్డు ప్రసాదాలు వేలాల్లో వేల రూపాయల ధర పలికాయి. ఆదివారం జరిగిన వేలంలో స్థానిక మాస్టర్ సీవీవీ నగర్‌లోని శ్రీ విద్య వినాయకుడి లడ్డు ప్రసాదాన్ని సురేంద్ర 85,000 రూపాయలకు దక్కించుకోగా వెండి చైన్‌ను ఎ.వి.ఎస్.వాసు 35,000 రూపాయలకు, కలశాన్ని ఆక్కూర నాగరాజు 11,100 రూపాయలకు, కండువాను జగదీష్ ఆచారి 10,000 రూపాయలకు, వెండి విగ్రహాన్ని తలారి వెంకటేశులు 6,200 రూపాయలకు దక్కించుకున్నారు. 10వ వార్డులోని శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకుడి లడ్డు ప్రసాదాన్ని బూసనగారి చిట్టోడు 82,000 రూపాయలకు, వెండి చైన్, ఉంగరాన్ని యేళ్ల వెంకటేశులు 40,000 రూపాయలకు, షాలువాను నరుగుండ్ల వీరాంజినేయులు 16,116 రూపాయలకు, కండువాను కేత ప్రవల్లిక 11,200 రూపాయలకు దక్కించుకున్నారు. వేలాల అనంతరం ప్రసాదాలతో భక్తులు డప్పువాయిద్యాల మధ్య పట్టణ వీధుల్లో భారీ ఊరేగింపులు నిర్వహించారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

- డప్పులు ,వాయిద్యాల నడుమ భక్తులు నృత్యాలు

- విఘ్నేరుడుని నామ స్మరణలతో మారుమోగిన రాయదుర్గం పట్టణం

వినాయక విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త)

పార్వతీ, పర్వమేశ్వరుని తనయుడు విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు, లోకంలో తొలిపూజలు అందుకునే భోజ్జ గణేశ్వరుని విగ్రహాలను రాయదుర్గం పట్టణంలోని 8 వ వార్డు రైల్వే స్టేషన్ సర్కిల్, చంద్రబాబు నాయుడు కాలనీ, ఓబులాచారి రోడ్డు, కనేకల్లు రోడ్డు ఇలా పట్టణంలో వాడవాడలా వినాయక మండప నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో మండపాలలో కొలువు ఉంచి ఐదు రోజులు పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వినాయక నిమజ్జనం సందర్భంగా రాయదుర్గం పట్టణంలో వినాయక విగ్రహాలను ట్రాక్టర్లు, వివిధ వాహనాలను ప్రత్యేకంగా అలంకరింపజేసి వినాయక విగ్రహాలను ఉంచి ఊరేగింపు కార్య క్రమం నిర్వహించారు. ఊరేగింపు కార్యక్రమానికి రాయదుర్గం పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొని వీక్షించారు. అలాగే వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా వాహనాల ముంగిట భక్తులు, మహిళలు నృత్యాలు చేస్తూ భోలే గణేష్ మహా రాజ్‌కు జై అంటూ.. గణపతి పప ్ప మోరియా అంటూ నినాదాలు చేస్తూ భక్తిని చాటుకుంటూ కనేకల్ రోడ్డు సమీపాన వాటర్ ట్యాంకు వద్ద ఏర్పాటు చేసిన బావిలో నిమజ్జనం చేశారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ సుమన్ లు పోలీసు సిబ్బందితో గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు. దీంతో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది.

ఏకగ్రీవంగా నూతన కమిటి ఎన్నిక

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా దూదేకుల సంఘ భవనము నందు సర్వసభ్య సమావేశము వ్యవస్థాపక అధ్యక్షులు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ కె.నూర్‌మహమ్మద్ అధ్యక్షతన జరిగినది. ఇందులో అనంతపురము జిల్లా దూదేకుల / నూర్బాష్ బిసి, ముస్లీం సంక్షేమ సంఘము నూతన బాడీని సభ నందు చర్చించి జిల్లా అధ్యక్షులుగా టి.నబీరసూల్, జిల్లా ప్రధాన కార్య

03ATP04.qxd:03ATP04.qxd 01/01/01 7:16 AM Page 1

ప్రోగ్రెస్సివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని సర్వోదయ స్వాతంత్ర్య సమరయోధుల సంఘ భవనంలో ప్రోగ్రెస్సివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎంగిరి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కృష్ణ, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, ఎపిజిఇఎఫ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి స్కూల్ డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి, ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీదేవానందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల రేషనలైజేషన్, పదోన్నతులు బదిలీలు, కామన్ సర్వీసు రూల్స్, సిపిఎస్ రద్దు వంటి అనేక అంశాలపై కూలంకుషంగా చర్చించారు. సంఘ పక్షాన పలు తీర్మానాలు ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు. సుకన్య సంవృద్ధి యోజన పథకంకు రూ.25లక్షలు విరాళంగా రాష్ట్ర అధ్యక్షు లు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.రాంభూపాల్‌రెడ్డిని సన్మా నించారు. అదే విధంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కోనూరు రాజశేఖర్‌ని సన్మానించారు. అలాగే పిఆర్‌టి యుఎపి పూర్వ అధ్యక్షులు కీ.శే.మత్తి కమలా కర్‌రావు, ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు కీ.శే.రంగారావుకి శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ సమావశంలో అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు, కార్య వర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు. పిఆర్‌టియు రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గుజ్జుల తిరుపాల్, పత్రికా సంపాదకులు వల్లూరు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రోగ్రెస్సివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ నాయకులు

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదా..?

- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

.తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలుపుతున్న ఉద్యోగుల పట్ల రాష్ట్రప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపిఐ జిల్లా కార్దయర్శి జాఫర్ పేర్కొన్నారు. నగరంలోని మాసినేని గ్రాండ్‌లో సత్య శోధక్ సమాజ్ ఆధ్వర్యంలోప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు ఉద్యోగులకు లేదా అనే అంశంపై ఆదివారం చర్చావేదిక ఏర్పాటు చేశారు. సత్య శోధక్ సమాజ్ వ్యవస్థాపకుడు పోతుల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికిఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులతోపాటు సీపీఐ జిల్లా కార్దయర్శి జాఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో పాలకులు ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలు తుంగలోకి తొక్కారని విమర్శించారు. వారం రోజుల్లో సీపీఎస్‌ను రద్దు చేస్తామని 2019 ఎన్నికల ప్రచారంలో ఉద్యోగులకు హామీ ఇచ్చిన వైఎస్ జగన్ నేడు ముఖ్యమంత్రిగా మూడేళ్లు గడుస్తున్నా ఆ హామీ నెరవేర్చడం లేదంటూ మండి పడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. సీపీఎస్ రద్దు కోసం ఉపాధ్యా యులు నిరసనకు దిగితే నిర్దాక్షిణ్యంగా వారికి నోటీసులు అందించి ఎక్కడికక్కడ వారిని నిర్బంధించారన్నారు. జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో అనేక మంది విద్యార్థులు చదు వుకు దూరమవుతున్నారని అంతేకాకుండా ఉపాధ్యాయులను కుదించడం అనాలోచిత చర్య అని ప్రభుత్వంపై ఏకరువు పెట్టారు. అటు కేంద్రంలో ఇ టు రాష్ట్రంలో జరుగుతున్న పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లో ప్రజాద్యమం తారా స్థాయికి చేరి పాలక ప్రభుత్వాలపై తిరుగుబాటు మొదలైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం వల్ల యోచించాలని సిపిఐ వారికి అండగా ఉంటుందన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

పరిటాల రవీంద్ర జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లో రక్తదాన శిబిరం

- పరిటాల సిద్ధార్థ, వడ్లమూడి శ్రీహర్ష, కెఇ శ్యామ్ స్వయంగా రక్తదానం

అనంతపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు చేసిన దివంగత నేత,మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 65వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్, ఫిల్మ్‌నగర్‌లోని పరిటాల సునీత స్వగృహం దగ్గర, డా.వెంకయ్య, డా. మౌనిక, ఎన్‌టిఆర్‌ట్రస్టు వారి పర్యవేక్ష ణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా తరలివచ్చి సుమారు రెండు వందల యూనిట్లకు పైగారక్తదానం చేశారు. ఈసందర్భంగా పరిటాల సిద్ధార్థ మాట్లాడుతూ.. మా నాన్న పరిటాల రవీంద్ర మరణించి ఇన్నేళ్లైనా ఆయన అభిమానుల, శ్రేయోభిలాషుల గుండెల్లో ఇప్పటికీ నిలిచే ఉన్నారన్నారు. ఆయన చూపిన బాటలోనే తామంతా నడుస్తు న్నామని ఆయన ఆశయ సాధన కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలను మరింత విస్తరించే విధంగా ముందుకెళ్తామని చెప్పారు. ప్రతి ఏటా ఆయన జయ ంతి, వర్ధంతి కార్యక్ర మాలను పురస్కరించుకునిరక్తదానం, అన్నదానం తోపాటు ఇతర సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. మా నాన్న జయంతి సందర్భంగా గత నెల 30వ తేదిన బాపట్ల జిల్లా, రేపల్లెలో 500 యూనిట్ల కుపైగారక్తదానం చేసిన దండమూడి ధరణి మిత్ర బృందానికి, అనంతపురంలో 4వందల యూని ట్లకుపైగా రక్తదానం చేసిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగా అనంతపురం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

పరిటాల రవీంద్ర 65వ జయ ంతిని పురస్కరించుకుని రక్తదానం నిర్వహిస్తున్న దృశ్యాలు

విఆర్‌ఓల సమస్యలను పరిష్కరిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతాం

- విఆర్‌ఓల అసోషియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రవికాంత్

పామిడి, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త

రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే వారి అభ్యున్నతికి పాటుపడుతామని ఆంధ్రప్రదేశ్ విఆర్‌ఓల అసోసియేషన్ ఉపాధ్యక్షులు రవికాంత్ పేర్కొన్నారు. విఆర్‌ఓల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంజనేయులు (చంటి), రెవెన్యూ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు కుళ్ళా యప్ప, ఉపాధ్యక్షులు దివాకర్‌బాబు ఆధ్వర్ యంలో జరిగిన విఆర్‌ఓలు, రెవె న్యూ ఉద్యోగుల సమావేశంలో విఆర్‌ఓల అసోషియేషన్ జిల్లా కమిటీని ఎన్నుకోవటం జరిగిందని ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రవికాంత్ ఆదివారం తెలిపారు. పామిడి విఆర్‌ఓగా విధులు నిర్వహించిన రవికాంత్ ఇటీవల జరిగిన రెవెన్యూ ఉద్యోగుల సాదారణ బదిలీల్లో బాగంగా కూడేరు విఆర్‌ఓగా బదిలీపై వెళ్ళారు. విఆర్‌ఓలకు ఎలాంటి కష్టమొచ్చిన నేనున్నానంటూ వారికి అండగా నిలిచి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న రవికాంత్ రెవెన్యూ ఉద్యోగుల్లో మంచి గుర్తిం పును సంపాదించారు. అందరితో కలివిడిగా ఉంటున్న విఆర్‌ఓ రవికాంత్ విధులను అంకితభావంతో నిర్వర్తిస్తూ అధికారులను మన్ననలను పొంది వారి నుండి సన్మానాలను సైతం అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన జగనన్న సంపూర్ణ గృహహక్కు, ఓటిఎస్ మేళలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు అనంతపురం ఆర్డీఓ మధు సూదన్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అప్పటి జాయింట్ కలెక్టర్ (హౌసింగ్) నిశాంతి చేతుల మీదుగా ఉత్తమ విఆర్‌ఓ అవార్డును అందుకున్న రవికాంత్ విఆర్‌ఓల అసోషియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావటం గర్వించదగ్గ విషయమని పలువురు విఆర్‌ఓలు ఆయనకు అభినం దనలు తెలియజేస్తున్నారు. నన్ను విఆర్‌ఓల అసోషియేషన్ జిల్లా ఉపాధ్య క్షులుగా ఎన్నిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు అంజనేయులు (చంటి), రెవెన్యూ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు కుళ్ళాయప్ప, ఉపాధ్యక్షులు దివాకర్‌బాబులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రవికాంత్ వెల్లడించారు. రెవెన్యూ ఉద్యోగులు, ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా ముందుకెళ్తూ విఆర్‌ఓల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల ద్వార ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతామని ఆయన వివరించారు.

రవికాంత్‌ను సన్మానిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు.

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎపిటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బి.నరసింహులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

నంద్యాలలోని నేషనల్ డిగ్రీ, పిజి కళాశాలలో ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల అధ్యక్షతన జరిగిన ఎపిటిఎఫ్ రాష్ట్ర సంఘం సమావేశంలో పశ్చిమ రాయల సీమ ఉపాధ్యాయ శాసనమండలి ఎపిటిఎఫ్ ఎపిటిఎఫ్ అభ్యర్థిగా రాష్ట్ర కార్యదర్శి బి. నరసింహులు గారిని ఏకగ్రీవంగా ప్రకటిం చడమైనది. ఈ సమావేశంలో రాష్ట్ర పూర్వ ప్రధా న కార్యదర్శి పి. పాండురంగ వరప్రసాదరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్, ఎ.శ్యామ్ సుందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు రవి కుమార్, రఘుబాబు, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బి.కె. ముత్యాలప్ప, పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, రఘురామయ్య, ఆరు జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు జి.వెంకటేషులు, యస్.సిరాజుద్దీన్; కోడూరు శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి, శివయ్య, రంగన్న, నాగరాజు, భాస్కర్‌రెడ్డి, నాగరాజు యాదవ్, నాయకులు హణుమప్ప, సాకే భాస్కర్, సర్దార్ వలి, పూర్ణచంద్రరావు, నారాయణస్వామి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బి.నరసింహులు

ఉపాధ్యాయులపై కేసులకు నిరసనగా ఉపాధ్యా దినోత్సవ వేడుకల బహిష్కరణ

- ఎస్‌టియు నాయకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

సిపిఎస్ రద్దు కోసమై సెప్టెంబర్ 1వ తేదిన ఉపాధ్యాయ సంఘాలు పిలుపు నివ్వడంతో సంఘ నాయకులు, ఉపాధ్యాయులపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసి బైండోవర్ చేయడంర ఇమాండ్‌కు పంపుతామని భయాం దోళనకు గురి చేయడం జరిగిందని గతంలో ఎన్నడూ కూడా ఉపాధ్యా యు లపై ఇటువంటి నిర్బందకాండకొనసాగలేదని ఎస్‌టియు నాయకులు పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీని అమలు చేయమని ఉద్యమానికి పిలుపు నిచ్చామని, ఉపాధ్యాయులపై కేసులు నమోదు చేయడాన్ని నిరసి స్తూరాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకత్వం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను బహిస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా అనంతపురం జిల్లా శాఖ పక్షాన జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను బహిస్కరిస్తున్నామని ఉపాధ్యాయులపై నమోదు చేసిన కేసులు అన్ని ఎత్తివే యాలని జిల్లా అధ్యక్షులు సూర్యుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు కృష్ణమూర్తి తదితరులు డిమాండ్ చేశారు.

నేడు గురుపూజోత్సవం

- 24 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా విద్యాశాఖ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఈ నెల 5వ తేది భారతీయ ద్వితీయ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్ లో ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి గురుపూజోత్సవం-2022 కార్య క్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఎం పి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పి చైర్సన్, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్ట ర్, జిల్లా ఎస్పీ, ఆర్జెడి,జడ్పి సిఈఓ, వివిధ కార్పోరేటషన్, ఫెడరేషన్ చైర్మ న్లు, డైరెక్టర్లు హాజరు కానున్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పుర స్కారాలకు ఎంపికైన 24 మంది ఉత్తమ టీచర్లకు ముఖ్య అతిథులు చేతు ల మీదుగా పురస్కారాలు అందజేసిసన్మానంచేయనున్నారు. ఈ కార క్రమం నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా సమగ్ర శిక్షకు లక్ష రూపాయల బడ్జెట్‌ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

గురుపూజోత్సవానికి సిద్ధమైన వేదిక

ఉపాధ్యాయ దినోత్సవ సన్మాన కార్యక్రమం బహిష్కరిస్తున్న ఎస్ఎఎపి ఎపి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

నేడు ఉపాధ్యాయులను నేరస్తులను చేస్తూ ఎన్నో అవమానాలకు గురిచేస్తూ పోలీసులచే అరెస్టులు, బైండోవర్లు, నోటీసులు, పాఠశాలకు వచ్చి విద్యార్థుల ముందు ఓ నేరస్తునిగా చిత్రీకరించి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లడం, ఇటువంటి అనాగరిక చర్యలు తీసుకోవడం ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్న నేపథ్యంలో సోమవారం జరగబోయే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో దూరంగా ఉండాలని స్కూల్ అసిస్టెంట్లు సంఘం అనంతపురంజిల్లా శాఖ నిర్ణయించిందని ఎస్ఎఎపి ఎపి నాయకులు పేర్కొన్నారు. ఇప్పటికైనా బోధనాపరమైన స్వేచ్ఛ ఇచ్చి బోధనేతర పనులకు దూరంగా ఉంచాలని కోరుతున్నామన్నారు. ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొల్లే రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు పి.శివశంకర్, ప్రధాన కార్యదర్శి జి.లింగమూర్తి, రాష్ట్ర కోశాధికారి ఇ.గోవిందప్ప, ఉపాధ్యక్షులు శివశంకరయ్య, నాగన్న, వెంకటేష్, నారాయణస్వామి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

జెవివి నూతన అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల కమిటీ ఎన్నిక

అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

.స్థానిక రాజేంద్ర నగర్ పాలక ఉన్నత పాఠశాల, అనంతపురంలో జనవిజ్ఞాన వేదిక ఉమ్మడి అనంతపురం జిల్లా ప్లీనం జరిగింది. ముందుగా జాతీయ జెండా,జనవిజ్ఞాన వేదిక జెండాలను ఆవిష్కరించుకుని, అనంతరం 10:30 గంటలకు ప్లీనం ప్రారంభించారు. ఈ ప్లీనంకు జిల్లా అధ్యక్షులు ఎస్.భాస్కర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర గౌరవా ధ్యక్షులు ప్రొ.ఆచార్య రాచపాళెంచంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ అనంతపురం ఉమ్మడి జిల్లా కమిటీ నిర్వహిస్తోన్న ప్లీనం సందర్భంగా అభినం దనలు తెలిపారు. ఈ సమావేశం సక్రమంగా ముందుకెళ్లాలంటే ప్రజల్లో సైన్స్ భావాలు, శాస్త్రీయ దృక్పథం పట్ల చైతన్య వంతుల్ని చేయాలని, అందుకు రెండు జిల్లా కమిటీలు (నూతనంగా ఎన్నుకోబోయే) ఎంతో కృషి చేయాలని ప్రతినిధులందరినీ కోరారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా పాల్గొన్న డా.గేయానంద్ (మాజీ ఎమ్మెల్సీ) మాట్లాడుతూ.. జేవివి ఒక సంవత్సరంలో నిర్వహించిన కార్యక్రమాలను నెమరు వేసుకుని,రాబోయే సంవ్సతరాల కాల మంతా స్తానిక సమస్యల మీద భవిష్యత్‌లో దృష్టి సారించాలని అందుకు తగిన కార్యక్రమాలను రూపొందించుకుని జయప్రదం చేయాలని, ముఖ్యంగా నూతన విద్యావిధానం, జిల్లా అభివృద్ధి, ఆరోగ్య, మూఢనమ్మకాలు, రాజ్యా ంగ స్ఫూర్తిని కాపాడుకునే అంశాల మీద దృష్టి సారించాలని కోరారు. సభలో ఇంకా జెవివి మాజీ రాష్ట్ర అధ్యక్షులు డా.రంగన్న, రాష్ట్ర కార్యదర్శి మహేంద్రరెడ్డి, రాష్ట్ర కమిటీ నుంచి సందేశ మిచ్చారు. ఆ తర్వాతప్రదాన కార్యదర్శి నివేదికను డా.ఆదిశేషు, ఆర్థిక నివేదిక ఎం.రామిరెడ్డి ప్రవేశ పెట్టిన తర్వాత ప్రతినిధులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

నూతన కమిటీలో.. అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఎస్.భాస్కర్, డా.కె.లక్ష్మినారాయణ, కోశాధికారి ఎం.రామిరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలుగా డా.ఇటి.రామ్మూర్తి, డా.ఆదిశేషు, కోశాధి కారిగా చంద్రశేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డా.పి.ప్రసూన, జెవివి నగర అధ్యక్ష, కార్యదర్శిలు జి.ముత్యాలన్న, గంగనేనాయక్, నాయకులు రామకృష్ణ, డా.భాస్కర్, సమత నాయకులు, లక్ష్మి, శశికళ, రాధ, లలిత కార్యకర్తలు, ఉమ్మడి జిల్లాల నుంచి వందమంది ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

గణంగా గణనాథుని నిమజ్జనం

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని పురవీదుల్లో వినాయక చవితి సందర్భంగ వివిధ రూపాల్లో కొలువైన గణనాథుడు గత ఐదు రోజుల నుండి నిత్య పూజలందుకున్న వినాయకుడు ఐదవ రోజు నిమజ్జనం చేశారు. పి ల్లలు, పెద్ద లు, మహిళలు రంగులు చల్లుకుంటు దప్పుల ధరువుల మధ్య నృత్యాలు చేసుకుంటు బుక్కరాయసముద్రం గ్రామంలో పుర వీదుల్లో ఊరేగి ంచారు.వినాయక నిమజ్జనానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.సిఐ రాము ఆధ్వర్యంలో ఎలాంటి సంఘటనలు జరగ కుండ నిమజ్జనం వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు.

గ్రామంలో పురవీదుల్లో ఊరేగుతున్న గణనాథుడు

నిమజ్జనం సందర్భంగా ప్రజల దాహార్తికి మంచి నీరు ఏర్పాటు

మంచి నీటిని అందిస్తున్న డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ఆవాజ్ నాయకులు

అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

వినాయక నిమజ్జన సందర్భం గా భక్తాదులకు దాహార్తిని తీర్చడానికి డివైఎఫ్ఐ, ఆవాజ్, కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో మంచి నీటి సరఫరాను చేశారు. స్థానిక హెచ్ఎల్‌సి కెనాల్ దగ్గర, టవర్‌క్లాక్ దగ్గర మంచినీటి సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం 1వ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, అనంతపురం డివైఎఫ్ఐ మొట్టమొదటి కార్యదర్శి శివారెడ్డి, నగర కమిటీ సభ్యులు వలి, వెంకటేష్, గోపాల్, ముస్కిన్, నాయ కులు రాజు, పాలరాము, ఇస్మాయిల్, సంజీవులు, అంజి, వన్నూరప్ప, మోహన్, సురేష్, విజయ్ పాల్గొన్నారు.

గొర్తి వెంకటస్వామికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

.ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు గొర్తి వెంకటస్వామి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఎస్ఆర్. ఎడ్యుకషనల్ సొసైటీ ఆధ్వర్య ంలో ఆది వారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో పలువురు ప్రముఖులు ఆయనను సత్కరించారు. జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, ప్రముఖ విద్యావే త్తలు డాక్టర్ పతికి నారాయణ, డాక్టర్ దివాకర్‌రెడ్డి, సుంకర రమేష్, భరత్ తదితరులు శాలువా కప్పి, ప్రశంసా పత్రం, జ్ఞాపికతో అవార్డు ప్రధానం చేశారు. సెకం డరీ గ్రేడ్ టీచర్‌గా 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వెంకటస్వామి ప్రస్తుతం విడపనకల్లు మండలం పాల్తూరు మెయిన్ స్కూల్ ప్రదానో పాధ్యాయులుగా విశేష సేవలు అందిస్తున్నారు. తన సేవలను గుర్తించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అ వార్డు అందజేసిన నిర్వహకులకు, ప్రముఖులకు గొర్తి వెంకటస్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయనకు అవార్డురావడం పట్ల ప్రముఖ రచయి తలు, విద్యా వేత్తలు, నల్లాని రాజేశ్వరి, గుత్తా హరి సర్వోత్తమ నాయుడు, గుంటి మురళీకృష్ణ, భరద్వాజ్, షేక్ రియా జుద్దీన్, న్యాయవాది సాకే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గొర్తి వెంకటస్వామిని సాన్మనిస్తున్న దృశ్యం

క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్ కోసం ఇన్నోవేర్ ప్రైవేట్ ల్యాబ్స్

ఎస్కెయూ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

హైదరాబాద్ ఇన్నోవేర్ ప్రైవేట్ ల్యాబ్స్ క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగాన్ని సందర్శించింది. ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు 56 మంది విద్యార్థులు హాజరయ్యారు. 56 మంది విద్యార్థుల్లో 19 మంది ఎంపిక య్యా రు. వీరిలో 7 మంది సభ్యులకు ఆఫర్ లెటర్ వచ్చాయి. హైదరా బాద్‌లోని ఇన్నోవర్ ల్యా బ్‌లో ఉద్యోగాలు రావడం పట్ల యూనివర్సిటీ విసి విద్యార్థులను అభినం దించారు.

ఎంపికైన వారిని అభినందిస్తున్న విసి

వినాయక శోభ యాత్రలో శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థులు

అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

శ్రీవాణి డిగ్రీ, పిజి కళాశాల వార్డెన్ పిట్టు నందకుమార్‌రెడ్డి, పిఇ.ఆంజి నేయులు ఆధ్వర యలో గత ఐదు రోజులుగా కళాశాలలో వినాయక పూజలు నిర్వహించి ఆదివారం ఘనంగా వినాయక నిమజ్జనంలో విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా దూదేకుల సర్వ సభ్య సమావేశం

దూదేకుల సర్వసభ్య సమావేశంలో నూతన బాడీని ఎన్నుకుంటున్న దృశ్యం

హాజరైన జిల్లా వ్యాప్తంగా దూదేకుల సామాజిక వర్గానికి చెందిన వారు

అనంతపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

అంతపురం జిల్లా కేంద్రంలోని దూదేకుల సంఘ భవనంలో అనంత పురం జిల్లా దూదేకుల/నూర్దాష్ బిసి ముస్లిం సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కె.నూర్‌మహ్మద్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా అనంతపురం జిల్లా నూతన బాడీని, సభలో చర్చించి ఆమోదించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా టి.నబీరసూల్, జిలా ప్రధాన కార్యదర్శిగా ఎండి.ఖలందర్, గౌస్‌పీరా, జిల్లా ఉపాధ్యక్షులుగా పట్నం రామాంజినేయులు, జిల్లా సంయుక్త కార్యదర్శిగా గౌస్‌పీరా, కార్యనిర్వహక కార్దయర్శిగా స్టార్ కుల్లాయప్ప, డి.దాదా ఖలందర్‌లను ఎన్నుకున్నారు.

నాల్గవ సెమిస్టర్ పరీక్షలను పరిశీలించిన విసి

ఎస్కెయూ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

నాల్గవ సెమిస్టర్ పరీక్షల పరిశీలనలో భాగంగా వైస్ ఛాన్స్‌లర్ ప్రొ. మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి సిరికల్చర్ విభాగాన్ని పరిశీలించారు. దీని వల్ల విద్య

06ATP04.qxd:06ATP04.qxd 01/01/01 7:15 AM Page 1

గురువు అంటే తలరాత మార్చే అపర బ్రహ్మ

- జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ - ఘనంగా సాగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం

అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

సృష్టికర్త బ్రహ్మ రాసిన తలరాతను కూడా జా్ఞన జ్యోతులు వెలిగించి మార్చగల శక్తి గురువులకు మాత్రమే ఉందని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అన్నారు. వైఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలోజిల్లా వ్యాప్తంగా 50 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రధానం చేశారు. స్థానిక జడ్పి సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి భరత్ అధ్యక్షత వహించారు. జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతోపాటు డిప్యూటీ మేయర్ గొగటం విజయభాస్కర్‌రెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ సీనియర్ రచయిత డాక్టర్‌పతికి రమేష్‌నారాయణ, అర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.దివాకర్‌రెడ్డి, వైఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర రమేష్ తదితరులు ఆత్మీయ అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. డాక్టర్ రమేష్ నారాయణ మాట్లాడుతూ.. గురువుల స్థానానికి వన్నె తెచ్చేలా వారి ప్రవర్తన ఉండాలని అవార్డులతో బాధ్యత మరింత పెరుగుతుందన్నారు. డాక్టర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంతో అదృష్టం చేసుంటేనే బోధనా వృత్తి లభిస్తుందని ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజ నిర్మాతలుగా ఉపాధ్యాయులది ప్రత్యేక స్థానమని కేవలం విద్యాబోధనతోనే సరిపెట్టుకోకుండా సామాజిక సమస్యలైన ప్లాస్టిక్ నిషేదం, పర్యావరణ పరిరక్షణ వంటివి తరగతి గదిలో బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు కె.దివ్య తేజ, వైస్ ప్రెసిఎంట్ దీప్‌కిరణ్, నందిత, గాయత్రి, చాందిని, మిథున్, రాంభూపాల్, సురేష్ భూషణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ విజయ్ సాయికుమార్, రాఘవేంద్ర నారాయణ తదితరులు 200 మందికి భోజన వసతి కల్పించారు.

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తదితరులు

జనశక్తి అభియాన్ కింద ముమ్మరంగా అభివృద్ధి పనులు చేపట్టాలి

- కేంద్ర, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ ఉమా నందూరి

కంబదూరు, సెప్టెంబర్ 4ప్రభాతవార్త

జలశక్తి అభియాన్ కింద ముమ్మరంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ ఉమా నందూరి అధికారులకు ఆదేశించారు. ఆదివారం ఆమె కంబదూరు చెరువు వద్ద తిమ్మాపురం గ్రామంలో జలశక్తి అభియాన్ కింద చేపట్టిన అమృత సరోవర్ నీటి సంరక్షణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమా నందూరి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో జలశక్తి అభియాన్ కింద ముమ్మరంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. వాలుకు అడ్డంగా గ్యాంలు, ఇతరాత్ర పనులు చేపట్టి వర్షపునీటిని ఒడిసిపట్టాలని, ప్రతి చుక్కను పొదుపుగా వాడుకునేలా ప్రజలను చైతన్యపరచాలన్నారు. కంబదూరులో జలశక్తి అభియాన్ కింద చేసిన పనులు చాలా బాగా చేయించారని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ ఆంజినేయులును ఏపిఓ సుధాకర్‌ని ఆమె ప్రశంసించారు. కందూరు చెరువుగట్ట వద్ద అధికారులు సాధారణ వర్షపాతం భూగర్భ జలమట్టం జలశక్తి అభియాన్ కింద చేపట్టిన పనులు, అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్, డిసిల్టింగ్, ఫారంపాండ్స్, రాక్పెల్ గ్యాంలు, ఉపాధిహామీ ద్వారా చేపట్టిన పనులు, అమృత్ సరోవర్ కింద చెరువులో వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కస్తూరి బాయ్ పాఠశాల విద్యార్థి దీప్తి ఉపాధిపనులపై సమావేశంలో చక్కగా వివరించింది. ఆ విద్యార్థిచెప్పిన విధానాన్ని జాయింట్ సెక్రెటరీ చాలా మెచ్చుకున్నారు. అనంతరం ఉమా నందూరికి స్థానిక ఎంపిపి సర్పంచు పూలదండలతో దుశ్శాలవాలతో సన్మానించారు. సమావేశంలో డిఎఫ్ సందీప్ కృపాకర్, డ్వామా పిడి వేణు గోపాల్‌రెడ్డి, ఏపిడి రమేష్‌నాయక్, ఎంపిడిఓ ఆంజినేయులు, ఏపిఓ సుధాకర్, ఇరిగేషణ్ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, వాటర్ రీసోర్స్ ఆఫీసర్ నారాయణనాయక్, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి రాజశేఖర్, ఎంపిపి తిమ్మ రాజమ్మ గోవిందు సర్పంచు పద్మావతమ్మ గంగాధర పలువురు అధికారులు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

అమృత సరోవర పనులను పరిశీలిస్తున్న కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ ఉమా నందూరి

ఉపాధి హామీ పనుల ఫోటో ప్రదర్శనను తిలకిస్తున్న కేంద్ర జాయింట్ సెక్రెటరీ

జలశక్తి అభియాన్ పనులను పరిశీలించిన కేంద్ర బృందం

పెనుకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

పెనుకొండ మండల పరిధిలో దుద్దేబండ, కురువాండ్లపల్లి పంచాయితీలలో చేపట్టిన జలశక్తి అభియాన్ పనులను కేంద్ర బృందం సభ్యులు ఉమా నందూరి ఆదివారం పరిశీలించారు. అనంతరం కురుబ వాండ్లపల్లి పంచాయితీ ఏపిఐఐసి భూములలో మొక్కలు నాటడం, పాత బ్లాక్‌లో చేసి ఎస్ఎంసి టెన్చ్, సరిహద్దు ట్రెంచ్, ప్లాంటేషన్, గొందిపల్లి చెరువులో అమృత సరోవర్ పనులను పరిశీలించారు. పనులు చేస్తున్న కూలీలతో విరవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ రామాంజి నేయులు, పుట్టపర్తి క్లస్టర్ ఏపిడి రఘునాథరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిడిఓ శివశం కరప్ప, ఏపిఓ జయమ్మ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

మొక్కలు నాటుతున్న దృశ్యం

ఎమ్మెల్యేకు ఆత్మీయ సన్మానం

పెనుకొండ,

సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ కార్యాలయంలో ఆదివారం దుద్దేబండ పంచాయితీ మాజీ ఉప సర్పంచు చంద్రగిరి గ్రామానికి చెందిన కురుబ వెంకట్రాముడు కుమారుడు సురేష్, శ్రీనివాసులకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సచివాలయ నియామకాలలో ప్రభుత్వ ఉద్యోగము పొందినందుకు ఇటీవల ఉద్యోగాలను పర్మినెంట్ చేసినందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులు కలిసి, స్నేహితులతో కలిసి ఎమ్మెల్యే శంకర్ నారాయణకు శాలువా కప్పి మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఒకే కుటుంబంలో ఇద్దరికి ఉద్యోగాలు పొందడం ఆనందదాయకమని, గ్రామంలో నిరుపేద రైతు కుటుంబం నుంచి గొర్రెల కాపరుల కుటుంబం నుంచి ప్రభుత్వ నియామకాలలో విజయం సాధించిన ందుకు నియామక చర్యలు చేపట్టి ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే శంకర్ నారాయణకు ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్దేబండ మాజీ సర్పంచు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు లక్ష్మి, ఆదినారాయణ, మండల వైస్ ప్రెసిడెంట్ రామాంజినేయులు, అగ్రి చైర్మన్ కొండలరాయుడు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దృశ్యం

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సబ్ కలెక్టర్

పెనుకొండ,

సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

పెనుకొండ సబ్ కలెక్టర్ నవీన్ ఓటరు కార్డుకు ఆధార్ నెంబర్ అనుసంధాన ప్రక్రియ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పెనుకొండ నగర పంచాయితీ పరిధిలోని 149 నుంచి 154 పోలింగ్ కేంద్రాలను ఆదివారం సందర్శించారు. ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలని బిఎల్ఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ, భార్గవ్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ అశ్వర్థ నారాయణ పాల్గొన్నారు. అదే విధంగా పెనుకొండ రూరల్ పరిధిలోని గుట్టూరు, ముని మడుగు, దుద్దేబండ, గొల్లపల్లి, వెంకటగిరి పాళయ ప్రాంతాలలోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దారు స్వర్ణలత సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ అశ్వర్థ నారాయణ, సూపర్ వైజర్ హమీద్, వీఆర్ఓ బషీర్, పిఎల్ఓలు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నవీన్

టిడిపిలోకి వైసిపి నాయకుల చేరిక

టిడిపిలో చేరిన వారితో జె.సి

పుట్లూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని గరుగుచింతలపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఆదివారం తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గోపి, కొండాడ్డి, సుబ్బయ్య, మల్లి, పెద్దిరాజు, రవి, శేషు, ఆలీ, మారుతి, నాగభూషణం, నాగేంద్ర, పెద్దిరాజు, తదితర 14 కుటుంబాలు టిడిపి నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి అధ్యక్షతన పార్టీలో చేరారు. అందరూ కష్టపడి పార్టీ అధికారం లోకి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటనారాయణ రెడ్డి, గోపాల్‌రెడ్డి, కులంద ర్‌రెడ్డి, నారాయణరెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, నారాయణస్వామి, మల్లెపల్లి చంద్ర, నవీన్, రామాంజినేయులు, రాము, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన ప్రసాదాలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : గణనాథుని నిమజ్జనం సందర్భంగా కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి ఆదివారం నిమజ్జనం చేసే భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు. వాడవాడలా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలను 5వ రోజు కరావులకుంటలో నిమజ్జనం చేసేందుకు విచ్చేసే దాదాపు 5 వేల మంది భక్తుల కోసం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా నిమజ్జనానికి వచ్చిన భక్తులు అన్నప్రసాదలను స్వీకరించి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రసాదాలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాదం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

పట్టణంలో వినాయకనిమజ్జనం సందర్భంగా హాజరైన భక్తుల సౌకర్యార్థం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమాన్ని టైల్స్ కాలనీకి చెందిన నరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవితేజారెడ్డి, వాసుదేవరెడ్డి, తదితర మిత్రబృందంతో కలిసి వేలాది మందికి అన్నప్రసాదం అందించారు. అదేవిధంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వినాయకనిమజ్జనంలో పాల్గొన్నారు.

అన్నప్రసాదం అందజేస్తున్న ఎమ్మెల్యే

వినాయక నిమజ్జనంలో పాల్గొన్న జె.సి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

పట్టణంలో ఆదివారం నిర్వహించిన వినాయక నిమజ్జనంలో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా జె.సి గాంధీసర్కిల్ చేరుకోగానే అందరికి మరింత ఉత్సాహం కలిగింది. తెల్లని వస్త్రాలతో తలపై పాగా చుట్టి దారి పొడవునా చిన్నారులు, మహిళలను పలుకరిస్తూ ఉత్సాహంగా ఆయన కూడా చిందులేశారు. దీంతో ఉత్సవంలో పాల్గొన్న యువకులు కేరింతలు కొడుతూ ఆయనతో కలిసి వీడియోలు తీసుకుంటూ ఉత్సాహంగా ముందుకు సాగారు.

నిమజ్జనంలో పాల్గొన్న జె.సి

జౌవకులకొత్తపల్లిలో ఘనంగా వినాయక నిమజ్జనం

అమడగూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని జౌవకులకొత్తపల్లిలో గ్రామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ఆదివారం కోలాహలంగా సాగింది. ఆడపడచుల జిక్కి విన్యాసాలతో కోటాట కార్యక్రమాలు యూత్ మజిటీ స్టెప్పులతో గణేష్ ఊరేగింపు ఆనందోత్సాహాలతో సాగింది. మండల పోలీసు అధికారుల సమక్షంలో గ్రామ ప్రజలు సంతోషంగా నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకున్నారు. నిమజ్జన కార్యక్రమం విజయవంతం కావడం పట్ల గ్రామ ప్రజలకు, ప్రతి ఒక్కరికి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

సిపిఐ మండల కార్యదర్శి

కస్సంద్రం పంచాయతీలో గ్రామసభ

అమడగూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని కస్సంద్రం గ్రామ సచివాలయంలో తహశీల్దార్ రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ఐ ఈశ్వరయ్య గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభలో ఆర్ఐ ఈశ్వరయ్య రైతులతో మాట్లాడుతూ 5 ఎకరాలలోపు వున్న వారు కొన్ని సంవత్సరాల నుండి సాగుచేసుకుని పంట పెట్టుకుంటున్న భూమిని ఒక ఎకరాగాని రెండు ఎకరాల గాని పాసుపుస్తకాలు చేయించుకోవడానికి అవకాశం వుంటుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా గ్రామసభలో 33 మంది రైతులు తమ దరఖాస్తులను అధికారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సద్దపల్లి శ్రీధర్‌రెడ్డి, విఆర్ఒ, విలేజ్ సర్వేయర్, రైతులు పాల్గొన్నారు.

గ్రామసభలు నిర్వహిస్తున్న దృశ్యం

భూ గర్భ జలాలు పెంచడమే జలశక్తి అభియాన్ ముఖ్య ఉద్దేశ్యం

- కేంద్ర జాయింట్ సెక్రెటరీ ఉమా నందూరి

కొత్తచెరువు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త

రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లాలో శ్రీసత్య సాయి జిల్లా చివరి స్థానంలో ఉందని, ఈ జిల్లాలో ప్రతి వర్షపునీటి చుక్కను ఒడిసి పట్టేలా ఉపాధి హామీ పనులు చేపట్టి భూగర్భ జలాలు పెంచడమే కేంద్ర జలశక్తి అభియాన్ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని కేంద్ర జలశక్తి అభియాన్ జాయింట్ సెక్రెటరీ ఉమా నందూరి పేర్కొన్నారు. కొత్తచెరువు సమీపంలో ఆదివారం కేంద్ర బృందం, స్థానిక అధికారులతో కలసి గొల్ల అశ్వర్థనారాయణకు చెందిన మెట్ట భూమి పొలంను సందర్శించారు. అక్కడ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న డ్రైల్యాండ్ హార్టికల్చర్, సరిహద్దు కందకాలు పరిశీలించారు. జలశక్తి అభియాన్ పథకం క్రింద కుంటలు, ఫారంఫండ్‌లు, కొండ చరియల్లో ట్రెంచ్‌లు, చెక్‌డ్యాంలు తదితర పనులు చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు భూ గర్భ జలాలను పెంపొందించాలని, ప్రతి జిల్లాలో 75 శాతం నీటి వనరులు సృష్టించే విధంగా కృషి చేయాలని ఆమె సూచించారు. శ్రీసత్యసాయి జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా అధిక సంఖ్యలో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు, భవిష్యత్తు తరాలకు నీటి లభ్యతను పెంచుకోవడం, డ్రైల్యాండ్ హార్టికల్చర్ ద్వారా మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టడం మూలంగా పచ్చదనం పెంపొందించడంతో పాటు జిల్లానే హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్ద వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా డ్వామా పి.డి. రామాంజినేయులు, ఎపిడి రఘునాథ్ రెడ్డి, ఎంపిడిఓ సిద్ధారెడ్డి, ఎపిఓ నాగిరెడ్డి, వైకాపా నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మామిడి మొక్కలను పరిశీలిస్తున్న జాయింట్ సెక్రెటరీ ఉమా నందూరి

రత్నాకర్ జన్మదినం... అభిమానుల కోలాహలం

- శ్రీసత్యసాయి జిల్లా సాధకునికి భారీ సత్కారం

పుట్టపర్తి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ 52 వ జన్మదిన వేడుకలను అభిమానులు కోలాహలంగా నిర్వహించారు. ఆదివారం పుట్టపర్తిలోని ఆయన స్వగృహం వద్ద వేలాది మంది అభిమానులు జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. మునుపటికి భిన్నంగా ఈ యేడు పోటాపోటీగా ఆయన అభిమానులు జన్మదినోత్సవ ఏర్పాట్లు చేశారు. శ్రీసత్యసాయి జిల్లా సాధకునిగా ఆయన కృషిని కర్తిస్తూ అభిమానం చాటుకున్నారు. క్రేన్ల సాయంతో భారీ ఎత్తున గజమాలలు, భారీ కేకులు ఏర్పాటు చేసి డప్పులు, మేళాలు, తప్పెట్లు, పూలు, చల్లుకుంటూ ఆయనను ఊరేగించారు. మిఠాయిలు, పండ్ల మొక్కలు, పుస్తకాలు ఆయన పేరిట వేలాది మందికి పంచిపెట్టారు. చిన్నారి పాఠశాల విద్యార్థులు మొదలుకొని, తన అభిమానులు, తన తండ్రి వంగత ఆర్.వి.జానకీరామయ్య సమకాలీకులు సైతం పెద్దఎత్తున ఆర్.జె.రత్నాకర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభకాంక్షలు తెలియజేశారు. మహమ్మారి కరోనా కారణంగా గత యాడు జన్మదిన వేడుకలు ఆయన సాదాసీదాగా జరుపుకోవడం జరిగింది. శ్రీసత్య సాయి జిల్లా ఏర్పాటులో ట్రస్ట్ తరపున ఆర్. జె.రత్నాకర్ కృషి, జిల్లా కార్యాలయాలకు ప్రభుత్వానికి ఆయన ద్వారా సహకారం అందించినందుకు స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ఆర్.జె.రత్నాకర్‌కు వేరువేరుగా జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

గజమాలతో ఆర్.జె.రత్నాకర్‌ను సన్మానిస్తున్న సామకోటి ఆదినారాయణ

52 కెజిల భారీ కేక్‌తో శుభాకాంక్షలు తెలుపుతున్న రమేష్‌నాయక్

అభిమానుల నడుమ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఆర్.జె. రత్నాకర్

వైయస్ భారతమ్మపై బురదజల్లే కార్యక్రమాన్ని మానుకోండి

- మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్

కంబదూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

చంద్రబాబు లిక్కర్ బిజినెస్‌లో భారతమ్మ ప్రమేయం ఉందని బురజల్లే కార్యక్రమాన్ని మానుకోవాలని చంద్రబాబు హయాంలోనే అప్పటి ప్రభుత్వ డిస్టిలరీలకు భారీగా అనుమతులు ఇచ్చిందని మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆరోపించారు. ఆదివారం కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని మరిమే కలపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అనంతరం తెలుగుదేశం పార్టీ ఆరోపించిన విషయాలపై ఆమె మీడియాతో మాట్లాడారు. టిడిపి హయాంలో రాష్ట్రంలో మద్యం ఏరులై పారేదని పేర్కొన్నారు. 256 బ్రాండ్‌కు చంద్రబాబే అనుమతులు ఇచ్చారని వివరించారు. ఇప్పుడు రాష్ట్రం లో సంక్షేమ పథకాలు అమలు అవుతుంటే ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. ఇదంతా చూసి చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారని ఉషాశ్రీ చరణ్ మండిపడ్డారు. రాష్ట్రంలోని మద్యంకంపెనీలన్నీ తెలుగు దేశం పార్టీ వాళ్లవేనని ఆరోపించారు. చంద్రబాబు అధికారాన్ని అడ్డు పెట్టుకునినారా భువనేశ్వరి, వేల కోట్లు ఆర్జించిందని ఆరోపించారు. చంద్రబాబు రెండెకరాల నుంచి రెండు లక్షల కోట్ల ఆస్తి ఎలా సంపాదించారని ప్రశ్నించారు. ఏపికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 43వేల బెల్టు షాపులను రద్దు చేశారని, పర్మిట్ రూమ్లు అనుమతి రద్దు చేశారని గుర్తు చేశారు. మదంయదుకాణాలను 4,380 నుంచి 2,934కు తగ్గించారన్నారు. జగన్‌కు మంచి పేరు వస్తుంటే తట్టుకోలేక చంద్రబాబు ఆరోపణలు చేస్తున్నారని వాపోయారు. వైఎస్ ఆర్‌సిపి ప్రభుత్వంలో ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రజల ఆదరణ పెరిగిందన్నారు. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి లిక్కర్ బిజినెస్ వెళ్తే విచ్చల విడిగా అమ్ముతారని జగన్ ఎక్సైజ్‌శాఖతో మందును అమ్మిస్తోందని అన్నారు. దీంతో మద్యం అమ్మకాలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయన్నారు. మహిళలు కూడా చాలా సంతోషపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోకంబదూరు జడ్పిటిసి నాగరాజు, వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్ నాయకులు బాబురెడ్డి, గోవిందు, సర్పంచు బాపూజీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

జలశక్తి అభియాన్ పనులను పరిశీలించిన కేంద్ర బృందం

జలశక్తి అభియాన్ పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలో జరుగుతున్న జలశక్తి అభియాన్ పనులు పరిశీలించడానికి ఆదివారం కేంద్ర బృందం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలకేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రామంలో జెఎసి-సిటిఆర్ 2022 కింద ఉపాధి హామీ పథకంలో చేపట్టిన చట్టం పూడికతీత పనులను కేంద్ర బృందం సభ్యులు ఉమా నందూరి ఆదివారం పనులను పరిశీలించారు. ఈసందర్భంగా పనుల యొక్క పురోగతి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర బృందంతోపాటు పిడి రామాంజినేయులు, ఏపిఓ శంకర్, టిఎలు, లింగమయ్య, సుబ్రహ్మణ్యం, అనిల్, శివకుమార్, వీరనారాయణ, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్, నరసింహులు, ఉపాధిహామీ మేట్లు కూలీలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా కదిరిలో వినాయక నిమజ్జన వేడుకలు

కదిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : కదిరి పట్టణంలో ఆదివారం అత్యంత వైభవంగా అంగరంగ వైభోగంగా భక్తాదులు వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించారు. కదిరి మున్సిపాలిటి పరిధిలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో, కదిరి పట్టణంలో వినాయక చవతి పండుగ సందర్భంగా కొలువైన విగ్రహాలన్నీ అక్కడికి చేరుకున్నాయి. ఆనవాయితిగా ఖాద్రీ నరసింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని పల్లకిని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి, సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, ఎంఎస్ పార్థసారథి, అత్తార్ చాంద్‌బాషలతో పాటు ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, కమిటీ చైర్మెన్ జెరిపిటి గోపాలక్రిష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు వజ్ర భాస్కర్‌రెడ్డిలు రథాన్ని ముందుకు లాగి నిమజ్జన వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేషుని రథానికి ప్రత్యేక పూజలను ఎమ్మెల్యే సిద్ధారెడ్డి నిర్వహించారు. బోలో గణేష్ మహారాజ్‌కీజై గణపతి పప్పా మోరియా అన్న నినాధంతో గణనాథుని స్మరించుకుంటూ భక్తులతో కలిసి రథం లాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి, సహనం, ఐకమత్యం, మతసామరస్యానికి ప్రతీకగా గణేష్ మహరాజ్ యొక్క వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయుర్ ఆరోగ్యాలతో జీవించాలని ఆ గణేష్‌ను వేడుకున్నానన్నారు. ఈ యేడు కూడా వర్షాలు సకాలంలో కురిసి రైతులం దరూ సుభిక్షంగా ఉండాలని గణేష్‌ని యొక్క చల్లని దీవెనలు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకున్నానన్నారు. అనంతరం పట్టణ మంతా కోలాహలం నడుమ గణేష్ నిమజ్జానికి గణనాథుల్ని పట్టణమంతా ఊరేగించారు. అనంతరం కరావులకుంటలో గణేష్ ప్రతిమలను నిమజ్జనం గావించారు.

రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, ఎస్పీ

అంగరంగవైభవంగా